# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఝాల దాసు

తెలంగాణ గురువారం, 27 - ఫిబ్రవరి - 2025 సంపుటి : 16 సంచిక : 210 పేజీలు 08 వెల : 6/-





### యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఇన్‌చార్జుల మయం

5లో..

### యువ ఐపీఎస్‌లకు సీఎం రేవంత్‌రెడ్డి చురకలు

మిగతా 7లో..

మిగతా 7లో..

7లో..

మిగతా 7లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
27-02-2025


## టెలిఫోన్ అడ్వైరైజర్ కమిటి మెంబర్‌గా తాజోద్దీన్



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

టెలిఫోన్ అడ్వైరైజర్ కమిటి సభ్యులుగా,మాక్లూర్ కేంద్రానికి చెందిన తాజోద్దీన్ ఎన్నికయ్యారు. టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ సభ్యులుగా, తాజోద్దిన్ ని నియమిస్తూ, భారత్ సంచార్ నిగం లిమిటెడ్ బియస్ ఎన్ఎల్ ఉత్తర్వులు జారీ చేసిందని, తాజు తెలిపారు. వచ్చే సంవత్సరం జులై నెల వరకు ఈ పదవి కోనసాగుతుందని ఆయన తెలిపారు. తాజోద్దిన్ సుదీర్ఘ కాలంగా, బిఆర్ ఎస్ పార్టీలో కొనసాగుతూ, మాక్లూర్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులుగా కొనసాగుచున్నారు. ఈ నియామానికి సహకరించిన రాజ్యం సభసభ్యులు కే సురేష్ రెడ్డికి, ఆర్మూర్ నియోజక వర్గం మాజీ ఎమ్మెల్లే ఆశన్నగారి జీవన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# శివనామస్మరణతో మారుమ్రోగిన ఆలయాలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎడపల్లి మండలం లోని శైవక్షేత్రాలు శివనామస్మరణతో మారు మ్రోగాయి. ఉదయం నుండే ఆలయాలకు భక్తుల తాకిడి మొదలైంది .భక్తులు శివలింగానికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి, భస్మము, పూలమాలలతో అలంక రించారు. శివలింగాలకు పండ్లతో నైవేద్యాలు సమర్పించారు. శివునికి ఇష్టమైన బిల్వపత్రాలతో, గోగుపూలతో శివలింగాన్ని అలంకరించి ఆరాధించారు. భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టి శివ నామాన్ని స్మరిస్తూ శివారాదనలో లీనమయ్యారు. కుర్నపల్లి గ్రామంలో ఉమమ హేశ్వరా లయంలో శివరాత్రి నుండి వారం రోజుల పాటు ఉత్సవాలు ప్రారంభ మయ్యాయి. ఈమేరకు బుధవారం రాత్రి చిన్నరథాన్ని గ్రామ పుర వీధుల్లో ఊరేగించారు.ఉత్సవాలు ప్రారంభం కావడంతో వారం రోజుల పాటు పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. అలాగే కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.అలాగే మండల కేంద్రంలోని ఆదేశ లింగఆ లయంలో, వడ్డేపల్లి, ఠాణాకలాన్, జానకంపేట్ స్వయం భూ శివాలయం, శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయం వద్ద గల శివాలయాల్లో భక్తులు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు.అలాగే పురుషులు, మహిళలు ఉపవాస దీక్షలతో శివుణ్ణి ధ్యానిస్తూ జాగరణ చేశారు.

## చేత్త సేకరణ వాహనాలపై నివేదిక ఇవ్వాలి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో పారిశుధ్య సమస్య తలెత్తకుండా చూడాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్ సూచించారు. బుధవారం బోధన్ మున్సిపల్ కమిషనర్ వెంకట్ నారాయణతో మున్సిపల్ శానిటేషన్ పై సమీక్ష నిర్వహించారు.చెత్త సేకరణ ఆటోలను పరిశీలించారు. వాహనాల మరమత్తుల పై నివేదిక ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.

# ఆలయాలకు పోటెత్తిన భక్తులు...



శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

మహాశివరాత్రి సందర్భంగా ఆలయాలకు భక్తులు పోటెత్తారు. శివనామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. పరమ శివునికి ఇష్టమైన రోజుగా చెప్పుకునే మహాశివరాత్రి రోజున ఇష్ట దైవాన్ని దర్శించు కునేందుకు శివుని దర్శనం కోసం భక్తులు క్యూగట్టారు.బోధన్ పట్టణం లోని చక్రేశ్వర శివాలయం, ఆత్మ లింగేశ్వరం, కార్తీక లింగేశ్వర, ఓంకారేశ్వర్, బాలాజీ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.ఆలయాలలో ప్రత్యేక అభిషేకాలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

## నీటి సమస్య పరిష్కరించండి.. మహాప్రభో..



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్

యాదాద్రి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో ఇండ్లల్లోకి నీళ్లు రాకగ్రామ ప్రజలు, ప్రైవేట్ వ్యక్తులకు డబ్బులు ఇచ్చి ట్యాంకర్లతో నీళ్లు పోయించు కుంటున్న ప్రజలు, పట్టించుకోని గ్రామ కార్యదర్శి, కాలనీ వాసులు కార్యదర్శికి ఎన్ని సార్లు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదంటున్నారు, వాళ్లకు నచ్చిన గల్లీలకి, ఇష్టం ఉన్న గల్లీలకి మాత్రమే నీళ్లు పెడుతున్నారని మొరపెట్టుకుంటున్నారు, పదిహేను రోజులకు ఒక్కసారైనా పెట్టండి సారు బట్టలు ఊతుకోవడానికి కలకృత్యలు చేసుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నేరడ శివాలయంలో స్నాన ఘట్టం ప్రారంభం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం నేరడ గ్రామంలోని శివాలయంలో స్నాన ఘట్టం ఏర్పాటు చేసేందుకు తన వంతుగా తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇటీవల రూ.3 లక్షల రూపాయలను విరాళం ఇవ్వగా,ఆ స్నానఘట్టాన్ని మహా శివరాత్రి సందర్భంగా మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరింపజేశారు. అనంతరం శివాలయంలో దయాకర్ రెడ్డి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ఉప ముఖ్యమంత్రి దంపతులకు మిఠాయి ఇస్తున్న రవణమ్మ



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

స్థానాల లక్ష్మీపురంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దంపతులకుమిఠాయి ఇస్తున్న పాతర్లపాడు వ్యక్తి గుడ్ల రవణమ్మ.చింతకాని మండలం పాతరపాడు గ్రామానికి ఆమె శివరాత్రి సందర్భంగా స్నానాల లక్ష్మీపురం లో మిఠాయి దుకాణం పెట్టింది .దుకాణం వైపు వెళుతున్న ఉప ముఖ్యమంత్రి దంపతులను ఆపి మిఠాయి ఇవ్వబోయింది.

## తెదేపా మహిళా కార్యకర్తకు ఘన నివాళి



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల కేంద్రంలో జనవరి 31న జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందిన బోనకల్ గ్రామానికి చెందిన లింగం నాగమణి మృతదేహానికి తెలుగుదేశంనాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. మృతదేహం పై పార్టీ పతకాన్ని కప్పి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ, జిల్లా నాయకులు నందమూరి సత్యనారాయణ, మండల నాయకులు గంగుల శ్రీనివాస రావు,బండి రామారావు,రావుట్ల వెంకటాచారి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు,టీఆరెఎస్ నాయకులు రెడ్డిబోయిన ఉద్దండు తదితరులు ఉన్నారు..

## బిజెపి కార్యకర్తకు ఆర్థిక సహాయం

### నియోజకవర్గ నాయకుడు ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం ఇబ్రహీంపేట్ గ్రామానికి చెందిన తంబకుల రాజబోయి బీజేపీ కార్యకర్త మరణించడం జరిగింది విషయం తెలుసుకుని వారి కుటుంబ సభ్యులకు బాన్సువాడ బీజేపీ నాయకులు ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ మృతుడి కుటుంబానికి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం చేయడం జరిగింది .ఈకార్యక్రమం లో మండల అధ్యక్షులు మజ్జిగ శ్రీనివాస్, బీజేపీ సీనియర్ నాయకులు ధాత్తు, గ్రామ బీజేపీ సీనియర్నాయకులు,పాల్గొన్నారు

## భక్తులందరికీ పండ్లు పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

వాసవి క్లబ్ సాయి గణేష్ నగర్ అధ్యక్షులు బిజ్జాల విశ్వనాథం ఆధ్వర్యంలో మమతా రోడ్డు యందు గల శివాలయంలోని భక్తులందరికీ పండ్లు పంపిణీ కార్యక్రమం చేసినారు. ఈ కార్యక్రమ మునకు ముఖ్యఅతిథిగా కడవెండి శ్రీనివాస్ విచ్చేసినారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ డోగుపర్తి నాగేశ్వరరావు, కోశాధికారి తెలుకుంట్ల శ్రీనివాస్ , మాజీ జోన్ చైర్ పర్సన్ తెలుకుంట్ల ఓంకార్ ,గౌరవ అధ్యక్షులు రాయపూడి ఫణిరాజ్ కుమార్ ,రీజియన్ చైర్మన్ కొత్తూరు రమేష్ కొదుమూరి జగన్నాథం,డిస్టిక్ ఆఫీసర్ సెక్రటరీ బూర్లే పుల్లారావు ,ఉపాధ్యక్షులు ప్రెసిడెంట్ గన్నారపు శ్రీనివాస్ ,కిరణ్ కుమార్, కొనతం వెంకటేశ్వరరావు , కొణతం రాజారావు ,బూర్లే ప్రసాద రావు మరియు కార్యవర్గ సభ్యులందరూ పాల్గొనినారు.

## దైవదర్శనానికి వెల్లచ్చేలోగా దొగ్గలు పడ్డారు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

దైవదర్శనానికి వెల్లచ్చేలోగా దొంగలుపడ్డారని మాక్లూర్ ఎస్ ఐ రాజశేఖర్ తెలిపారు ఆయన తెలిపిన ప్రకారం వివరాలు ఇలావున్నాయి. మాక్లూర్ పోలీస్ స్టేషన్ పరిధి ఆర్టీసీ కాలానికి చెందిన రవి మహాశివరాత్రి పురస్కరించికొని మాక్లూర్ పోలీస్ స్టేషన్ పరిధి రాంచంద్రపల్లి శివారులో గల కోటి లింగాల దేవాలయానికి ఉదయం కుటుంబసభ్యులతో వెల్లి దైవదర్శనం అనంతరం మధ్యాహ్నామ్ ఇంటికించేరుకొని చూడగా ఇంటింతాలాలు పగులగొట్టి యున్నాదని దొంగలు ఇంట్లోయున్న 22 గ్రాముల బంగారం 12 తులాల వెండి దొంగిలించినట్లు గుర్తించి మాక్లూర్ పోలీసులకుతెలియజేయగా ఒట్టి విషయమై బాధితుడు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోపు చేశామని మాక్లూర్ ఎస్ ఐ రాజా శేఖర్ తెలిపారు.

# శివ నామస్మరణతో మార్మోగుతున్న శైవ క్షేత్రాలు

### వివిధ గ్రామాల్లో ముస్తాబైన శివాలయాలు

### భక్తి పారవశ్యంలో శివ భక్తులు

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



మహాదేవుని పవిత్ర దినం మహాశివరాత్రికి మహబూబాబాద్ జిల్లా లోని శివాలయాలు ముస్తాబయ్యాయి. మహాశివరాత్రి ఉత్సవాలు జరుగనున్న నేపథ్యంలో నాలుగు రోజుల ముందు నుంచే ఆలయాలను ముస్తాబు చేస్తున్నారు.చిన్న గూడూరు మండలంలోని శివాలయంలో శివరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయంలో శివరాత్రి పర్వదినం రోజున ప్రతి ఏటా భారీ సంఖ్యలో వస్తున్న దృష్ట్యాభక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నా రు. భక్తుల దర్శనానికి ఏర్పాటు చేయడంతో పాటు ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. అలాగే చిన్న గూడూరు మండలం లోని చారిత్రాత్మక పుణ్యక్షేత్రం శివ ఆలయంలో శివరాత్రి ఉత్సవాలకు ఏర్పా ట్లు జరుగుతున్నాయి.తెల్లవారుజాము నుంచే పూజలు చిన్న గూడూరు లో మహా శివరాత్రి ఉత్సవాలు శుక్రవారం తెల్లవారుజాము 4 గంటల నుంచే ప్రారంభమవుతాయి. మేలుకొలుపు, గణపతిపూజ, రుద్రాభిషేకం, సాయంత్రం 7,00 గంటలకు శివపార్వతుల కళ్యాణం, అర్థరాత్రి 12.00 గంటలకు లింగోద్భావ కార్యక్రమం తదితర పూజలు జరుగుతాయని భక్తులు మంచాల గౌరీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
27-02-2025
3

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

టైమ్స్ ఆఫ్ వార్త – సంస్థాన్ నారాయణపురం
రిపోర్టర్ గజం శ్రవణ్



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మంత్రి కావాలని రాచకొండ హజ్రత్ గాలిఫ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ.మైనార్టీ నాయకుడు యండి. రహీం షరీఫ్ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్ రాచకొండ హజ్రత్ గాలిప్ ఉర్సు ఉత్సవాల్లో భాగంగా మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే రాజా గోపాల్ రెడ్డి మంత్రి కావాలని కాంగ్రెస్ పార్టీ మునుగోడు మైనార్టీ నాయకుడు యండి. రహీం షరీఫ్ ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో హజ్రత్ గాలిఫ్ దర్గాలో దట్టి కప్పి ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాచకొండ ప్రాంతం పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందాలి అంటే అది మన డైనమిక్ మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే రాజా గోపాల్ రెడ్డి కే సాధ్యం అవుతుంది అన్నారు హైదారాబాద్ నగరానికి కుత వేటు దూరంలో అన్న రాచకొండ ప్రాంతన్ని గత పాలకులు అభివృద్ధి చేయక పోవటం సిగ్గు చేటు అన్నారు. గత బి అర్ ఎస్ పార్టీ ప్రభుత్వం పేరుకే రాచకొండ కమిషనరేట్ అని నామకరణ చేశారు తప్ప ఇప్పటి వరకు రాచకొండ ప్రాంతం ఎలాంటి అభివృద్ధికి నోచు కోలేదు అన్నారు రాచకొండ ప్రాంతం రైతులకుప్రజలకు న్యాయం జరగాలి రాచకొండ ప్రాంతం ఒక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందాలి అంటే ఎమ్మెల్యే రాజా గోపాల్ రెడ్డి కి మంత్రి పదవి రావాలి అప్పుడే పూర్తి స్థాయిలో రాచకొండ ప్రాంతం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుంది అన్నారు మీడియా ద్వారా కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నాం ప్రజల మనిషి ఇక డైనమిక్ ఎమ్మెల్యే రాజా గోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మంచాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు కావాలి బుగ్గ రాములు ముదిరాజ్, సంస్థాన్ నారాయణపురం మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బైకని నరేందర్ యాదవ్, ఆరుట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల బాషా,మైనార్టీ నాయకుడు యండి ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

## శివాలయాలను దర్శించుకున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

మహా శివరాత్రి సందర్భంగా బీర్కూర్ మండల పరిధిలోని నారాయణపూర్ క్యాంప్ లో శివాలయాన్ని , నసురుల్లాబాద్ మండలం దుర్కి శివారులోని సోమలింగాల దేవాలయాన్ని సందర్శించి సోమలింగేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి.ఈ సందర్భంగా భక్తులకు మహ శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం సోమేశ్వర్ గ్రామం శివాజీ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభించడం జరిగింది.నియోజకవర్గ నాయకులు,ప్రజాప్రతినిధులు, భక్తులు పోచారం వెంట ఉన్నారు.

## రెండు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలును ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి

టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని



మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా చింతకాని మండలం నేరేడ గ్రామంలో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన డీప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క , వారి సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క . అనంతరం రెండు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలు ను ప్రారంభించిన డిప్యూటీ సీ.ఎం భట్టి విక్రమార్క .కార్యక్రమంలో జిల్లా ,మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు మరియు నేతాజీ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన శైవ క్షేత్రాలు..

### శివనామ స్మరణతో మారుమోగిన ఆలయ ప్రాంగణాలు..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం లోని అన్ని మండలాలతో పాటు బాన్సువాడ పట్టణంలోని శైవ క్షేత్రాలు బుధవారం మహా శివరాత్రి సందర్భ నీ పురస్కరించుకొని భక్తులతో కిటకిటలాడాయి. శివనామ స్మరణతో ఆలయ ప్రాంగణాలు మారుమోగాయి. శైవ క్షేత్రాలను విద్యుత్ దీపాలతో, పూలతో అందంగా అలంకరించి ముస్తాబు చేశారు. ఉదయం నుండి రాత్రి వరకు భక్తులు ఆలయానికి చేరుకొని శివలింగంపై నీళ్లు పోసి మొక్కలు తీసుకున్నారు. బాన్సువాడ పట్టణంలోని సంగమేశ్వర ఆలయం, అయ్యప్ప ఆలయం, ఈశ్వర ఆలయం ,శ్రీ కనక దుర్గాదేవి ఆలయం తో పాటు సోమలింగేశ్వర ఆలయం, బోర్లం శ్రీ ఆది బసవేశ్వర ఆలయంలో రాత్రి 12 గంటలకు లింగోద్ భావ పూజ తోపాటు స్పర్శ దర్శనం చేసే కార్యక్రమాలు నిర్వహించారు. అంతకుముందు భక్తులు జాగరణ చేసి భజన చేశారు. శైవ క్షేత్రాలలో రేపు శివపార్వతుల కళ్యాణం చేపట్టి, అన్న ప్రసాద వితరణ మహోత్సవం చేపట్టనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా ఆలయ కమిటీ ప్రతినిధులు, శివ భక్తులు, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

## అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రం శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయం

### మహాశివరాత్రి సందర్భంగా శివాలయానికి పోటెత్తిన భక్తులు

టైమ్స్ ఆఫ్ వార్త – శంకరపల్లి



శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన మహిమగల శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా బుధవారం భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఎంతో ప్రాముఖ్యత పొందిన శివాలయానికి భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్సార్సీపి నాయకురాలు, యాంకర్ శ్యామల స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే, యాంకర్ లకు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్రపటాలను అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రజలందరూ స్వామివారి కృపతో అష్టైశ్వర్యాలు, సుఖశాంతులతో కష్టాలన్నీ తొలగి ప్రశాంతంగా కలకాలం ఉండాలని ఆ మరకత లింగేశ్వరుడిని వేడుకున్నట్లు తెలిపారు. మహాశివరాత్రి రోజున మరకత లింగాన్ని దర్శించుకుంటే సకాల కష్టాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకమని, అందుకే ఇతర జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు మహాశివరాత్రి రోజున మరకత లింగేశ్వరుడిని దర్శించుకుంటారని అన్నారు. దీంతో ఆలయ కమిటీ సభ్యులు, పోలీసులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## ప్రమాదవశాత్తు గోదావరినదిలో పడి యువకుడు మృతి...

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి / రెంజల్



స్నానాలు చేసేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు నదిలో పడి ఓయువకుడు మృతి చెందిన ఘటన రెంజల్ మండలంలోని కందకుర్తి గోదావరి నది వద్ద బుధవారం చోటుచేసుకొంది. ఎస్సై తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బోధన్ మండలంలోని బర్దిపూర్ గ్రామానికి చెందిన అయిటివర్ధన్ (23)అనే యువకుడు బుధవారం కందకుర్తి గోదావరి నదిలో పుణ్య స్నానాలకు వెళ్ళాడు. ఈక్రమంలో ప్రమాదవషాత్తు కాలుజారి చెరువులో పడిపోయి ఉండొచ్చని మృతుని కుటుంబీ కుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## అయోధ్యను దర్శించుకున్న నేరల్ తాండ కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త – గాంధారి



గాంధారి మండలంలోని నేరల్ తాండ కాంగ్రెస్ నాయకులు మహాశివ రాత్రి సందర్భంగా అయోధ్య ఆలయానికి వెళ్లి బాలరాముడు, రామచంద్ర ప్రభువు ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనం చేసుకునమని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 500 ఏండ్ల నిరీక్షణకు వంద కోట్ల మంది హిందువుల కలను సాకరమైన పుణ్య భూమి శ్రీ రాముడు జన్మించిన అద్భుత దివ్యకేత్రం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో నేరల్ తాండ మాజీ ఉపసర్పంచ్ నర్సింగ్ మరియు తనతో వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దాపూర్‌లో ప్రత్యేక పూజలు..

టైమ్స్ ఆఫ్ వార్త – గాంధారి





వర్ని మండలం లోని సిద్దాపూర్ గ్రామం లో నూతన నిర్మించిన శివాలయం ను భక్తులు భక్తి శ్రద్ద లతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఆలయానికి పాలు గ్రామాల ప్రజలు కుటుంబ సమేతంగా వచ్చి శివాలయం ను దర్శించుకున్నారు. ఈ శివ లింగం ఎంతో పవిత్రమైనది కలలో వచ్చి పూజారి సరిచంద్ మహారాజ్‌కి ప్రత్యక్షమైన శివ లింగం అని భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టైమ్స్ ఆఫ్ వార్త రిపోర్టర్ మంజ రమేష్ ,బీజేపీ గ్రామ అధ్యక్షుడు బామన్ అజయ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి పాదయాత్ర...



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

మహా శివరాత్రి సందర్భంగా బుధవారం బీర్కూర్ మండల కేంద్రంలోని జోడు లింగేశ్వర మల్లన్న ఆలయం నుండి బొర్లం బస్వేశ్వర స్వామి ఆలయం వరకు సుధాకర్ యాదవ్ గురుస్వామి ఆధ్వర్యంలో ప్రారంభమైన మహా శివరాత్రి పాదయాత్ర , జోడు లింగేశ్వర ఆలయం నుండి తెలంగాణా తిరుపతి బీర్కూర్, దత్తత్రేయ స్వామి టెంపుల్ తిమ్మాపూర్, శ్రీ రాజ రాజేశ్వర స్వామి టెంపుల్ మైలారం, శ్రీ రామాలయం నాచుపల్లి తాండా, సాయిబాబా దేవాలయం నమ్లి, సోమేశ్వర ఆలయం దుర్కి, బసవేశ్వర స్వామి ఆలయం బోర్లం, దేవాలయాలకు "ఉపవాసంతో" పాదయాత్ర కొనసాగనుంది. ఈ పాదయాత్రలో సుధాకర్ యాదవ్ గురుస్వామి, మల్లయ్య ఆకాష్ కుమార్, గొసం గోపి, మంథాబాధ రాజేందర్, పోతుల శ్యామ్ సుందర్, మేకల శ్రీనివాస్, పట్టెపు గజేందర్, నారం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సబ్ కలెక్టర్ కిరణ్మయి..



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను బుధవారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పరిశీలించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి మౌలిక వసతుల ఏర్పాట్లపై ఆరా తీశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయడానికి వచ్చిన అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమాకు చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో అవసరమాకు మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఆమె వెంట సంబంధిత సిబ్బంది, తదితరులున్నారు.


since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
27-02-2025


# ఆ పరమశివుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**ప్రజలందరికీ మహా శివరాత్రి పర్వదినం శుభాకాంక్షలు.**

**పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, వెంకటేష్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 2 లోని శ్రీశ్రీశ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి దేవాలయం, ఎల్లమ్మ బండ ఎన్టీఆర్ నగర్ కాలనీ లో గల శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, సీఐ నర్సింహ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, పరమేశ్వరునికి అభిషేకం చేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదినం అతి పవిత్ర దినం. శివుడికి అత్యంత ఇష్టమైన రోజు, శివరాత్రి నాడు వాడ వాడల రోజు వారీ ఉపవాస దీక్షల తో , జాగారం తో వేడుక చేసుకుంటారు. ఆ పరమ శివుడిని ఆరాధిస్తూ పర్వశించే పవిత్ర రోజు మహా శివరాత్రి రోజు అని, ఉపవాసాలు, జాగరణలతో ఎంతో భక్తి శ్రద్ధలతో ఆ మహా శివున్ని కొలిచే పర్వదినం మహా శివరాత్రి.ప్రజలందరిపై ఆ మహాదేవుని కృపా కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని మనసారా ప్రార్థిస్తూ..మహాశివుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటూ సమస్త భక్త జనకోటికి మహా శివరాత్రి పర్వదినం శుభాకాంక్షలు తెలియచేస్తున్నానని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలియచేశారు. అదేవిధంగా శివుడు మహా తపస్వి, లోక క్షేమం కోసం చేసే తపస్సు అది, ఏ మంచి పని అయిన దీక్ష తో ఓ తపస్సులా ఆచరించాలని దేనికి చలించరాదు అని, ఈ విశిష్టతనే శివతత్వం బోధిస్తుంది అని, శివ శబ్దం మంగళాత్మకం అని , అందుకే శివుడు అనే పేరు ఎన్నో శుభాలను సూచిస్తుంది. శుభాలన్నీ గుణాలే ,అనేక గుణాలకు నిలయుడైన వాడు శివుడు ,ఆయనను లోకమంతా ఆరాదిస్తుంది అని, శివ నామాన్ని జపిస్తుంది ,ఆయన దర్శనం కోసం తపిస్తుంది అని, ఇదే శివతత్వం అని మహా శివరాత్రి పర్వదిన ప్రత్యేకం అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, నాయి నేనీ చంద్రకాంత్ రావు, కాశినాథ్ యాదవ్, భాస్కర్ రెడ్డి, శివరాజ్ గౌడ్, మల్లేష్, షౌకత్ అలీ మున్నా, నాగరాజు, రామకృష్ణ, పురెందర్ రెడ్డి, అల్లం మహేష్, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికి మహా శివరాత్రి శుభాకాంక్షలు..

**కూకట్‌పల్లిలో మహా శివరాత్రి వేడుకల్లో పాల్గొన్న ఇంచార్జి బండి రమేష్...**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



మహా శివరాత్రి పండుగ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం లోని కూకట్ పల్లి, మూసాపేట్, భరత్ నగర్, ఐడియల్ చెరువు రోడ్ లోని పాప గుడి, హౌసింగ్ బోర్డ్ రోడ్ నె%శీ. 3 & 6 పలు శివాలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు. శివలింగానికి పాలు, తేనె, నీరు వంటి పవిత్రమైన నైవేద్యాలతో రుద్ర అభిషేకం చేసారు.ఈ విధంగా బండి రమేష్ మాట్లాడుతూ ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేస్తూ భక్తులు కఠినమైన ఉపవాసాన్ని పాటించి , పండ్లు, పాలు మరియు నీరు మాత్రమే తీసుకొని “ఓం నమః శివాయ” వంటి మంత్రాలను పఠిస్తు .రాత్రంతా మేల్కొని జాగరణ తో భజనలలో పాల్గొంటారని ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఉండాలని మహాదేవునికి ప్రార్థించానని తెలిపారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తూము వేణు, పి. నాగిరెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సబ్సిడీ భాస్కర్, తూము కొండల్, ఎండీ నయీమ్, మైసయ్య,వెంకటేష్ యాదవ్, అశోక్, మేకల రమేష్, శివ చౌదరి, రమణ, శ్రీహరి పటేల్, శశిపాల్ సింగ్, నరేష్ , మైసయ్య యాదవ్, సంధ్య , కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివరాత్రి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి





తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరిం చు కుని భక్తులు వివిధ దేవాలయాల్లో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా జరుపుకు న్నారు. తిరుమలగిరి మండలంలోని గుండెపురి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ స్వయంభు, శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వ దినాన్ని పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే జలాల్పురంలో శివాలయంలో భక్తులు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహా శివుని కల్యాణోత్స వంలో పాల్గొని భక్తులు కిలకించారు. మున్సిపల్ కేంద్రం లోని శివాలయం వెంకటేశ్వర స్వామి గణపతి ఆలయంతో పాటు సాయిబాబా ఆలయంలో మండలం వ్యాప్తంగా ఉన్న అన్ని దేవాలయాలు మహిళలతో పాటు భక్తులతో కిటకిటలాడిపోయాయి.

## మహాశివరాత్రి సందర్బంగా ప్రత్యేక పూజ

**పాల్గొన్న జనసేన నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలోని వసంతనగర్ విశ్వనాథ స్వామి ఆలయం, మూసాపేట్ లోని పాపనాశేశ్వర ఆలయం, ఫతేనగర్ లోని శ్రీ శివాలయం దేవాలయ దేవస్థానం కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు కూకట్ పల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ప్రత్యేక పూజలలొ పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఈ శివరాత్రి పర్వదినం నాడు ప్రత్యేక పూజలలొ జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, భోగాది వెంకటేశ్వరరావు , కలిగినిడి ప్రసాద్ , వీరు , భరత్ గౌడ్ , పులగం సుబ్బు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శైవ క్షేత్రాలు..

**శివనామ స్మరణతో మారుమోగిన ఆలయ ప్రాంగణాలు...**

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గాంధారి మండల కేంద్రం లోని బోగేశ్వర్ ఆలయం బుధవారం మహాశివరాత్రి సందర్భనీ పురస్కరించుకొని భక్తులతో కిటకిటలాడాయి. శివనామ స్మరణతో ఆలయ ప్రాంగణాలు మారుమోగాయి. బోగేశ్వర్ ఆలయం లోని క్షేత్రాలను విద్యుత్ దీపాలతో, పూలతో అందంగా అలంకరించి ముస్తాబు చేశారు. ఉదయం నుండి రాత్రి వరకు భక్తులు ఆలయానికి చేరుకొని శివలింగంపై నీళ్లు పోసి మొక్కలు తీసుకున్నారు. అంతకుముందు భక్తులు జాగరణ చేసి భజన చేశారు. బోగేశ్వర్ ఆలయంలో రేపు శివపార్వతుల కళ్యాణం చేపట్టి, అన్న ప్రసాద వితరణ మహోత్సవం చేపట్టనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్య్ర కమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, శివ భక్తులు, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రికి సన్మానం..

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని చెన్నకేశవస్వామి దేవాలయ నూతన కమిటీ సభ్యులు నేరడలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్, శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్కని కలిసి చింతకాని చెన్నకేశవ స్వామి దేవాలయ అభివృద్ధి కోసం కృషి చేయాలని వినతి పత్రం అందజేసి, కమిటీ సభ్యులుగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపి శాలవతో సత్కరించారు.

## భక్త మార్కండేయ స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**మహా శివరాత్రి పూజల్లో పాల్గొన్న వడ్డేపల్లి**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కూకట్ పల్లీ దినబంధు కాలనీ లోని శ్రీ శివ భక్త మార్కండేయ దేవాలయం నందు నిర్వహించిన ప్రత్యేక శివరాత్రి పూజల్లో ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కార్యకర్తలతో కలిసి పాల్గొని, భక్త మార్కండేయ స్వామివారికి అభిషేకం నిర్వహించి స్వామి వారి దివ్య దర్శనం గావించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు రాజేశ్వరరావుని ఘనంగా సన్మానించారు, స్వచ్ఛమైన హృదయంతో మహాశివుని పూజించండి ఆయన మనకున్నటువంటి కష్టాలను తొలగించి శాంతిని అనుగ్రహించి, అంతులేని ఆనందాన్ని కలిగిస్తాడని వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బోడా అశోక్, బిజెపి సీనియర్ నాయకులు నామాల శ్రీనివాస్, దానబోయిన నర్సింగ్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఫతెనగర్ పాత శివాలయంలో శివరాత్రి ప్రత్యేక పూజలు..

**ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాధిరెడ్డి యుగంధర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



మహాశివరాత్రి సందర్భంగా బాలానగర్ డివిజన్ సాయి నగర్ లో శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామీ వారి దేవస్థానంలో, ఫతెనగర్ పాత శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కూకట్ పల్లి నియోజకవర్గ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాధిరెడ్డి యుగంధర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, ఈ కార్యక్రమంలో మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ ఛైర్మన్ బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, శ్రీనివాస్ గౌడ్ ,కూకట్ పల్లి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజానంద్ శేఖర్ బాబు, ఏస్సీ డిపార్ట్మెంట్ జిల్లా సభ్యులు జిల్లా శివ కుమార్,చింటు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది..

TIMES OF VARTHA (27-02-2025)MA_times of varha main (13-2).qxd 2/27/2025 6:45 AM Page 5



## యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఇన్‌చార్జుల మయం

- రెగ్యులర్ సబ్ రిజిస్టర్ లేక 8 నెలల్లో 10 మంది సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్ లే ఇంచార్జ్ సబ్ రిజిస్ట్రార్లు
- కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తులదే డేటా ఎంట్రీ ఆపరేటర్లు, వసూళ్లకు పాల్పడేది వాళ్లదే ఇష్టానురాజ్యం!
- రిజిస్టర్ అయిన డాక్యుమెంట్లపై ముద్ర వేసేందుకు రూ.100 నుండి రూ.500 ఇవ్వందే ముద్ర వేయని అటెండర్!
- షాడో ఇంచార్జ్ సబ్ రిజిస్టర్‌గా వ్యవహరిస్తున్న ప్రైవేటు వ్యక్తులు..
- ప్రభుత్వం నియమించిన డేటా ఎంట్రీ ఆపరేటర్లు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది ఉండగా ప్రైవేట్ వ్యక్తుల ప్రమేయం ఎందుకు!
- విచారణ జరిపి రెగ్యులర్ సబ్ రిజిస్టార్‌ను ప్రభుత్వం నియమించాలని ప్రజల డిమాండ్


టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

ఆస్తి క్రయవికాలలో తెలంగాణ రిజిస్ట్రేషన్ శాఖ కీలకపాత్ర వహించాల్సి ఉంటుంది. చట్టపరమైన క్రయ విక్రయాలను పారదర్శకంగా నిర్వహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ జియో టాకింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టింది. భాగ్య నగరానికి కూతపెట్టు దూరంలో ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న భువనగిరి సబ్ రిజిస్టర్ కార్యాలయానికి రెగ్యులర్ సబ్ రిజిస్ట్రార్ ను ప్రభుత్వం నియమించకపోవడం తో సంవత్సరానికి 200 నుండి 300 కోట్ల ఆదాయాలు సమ కూర్చే సబ్ రిజిస్టర్ కార్యాలయానికి రెగ్యులర్ సబ్ రిజిస్టార్ ను నియమించకపోవడంతో ప్రైవేట్ వ్యక్తుల కనుసన్నల్లో అస్తవ్యస్తంగా కొనసాగుతుంది. రెగ్యులర్ సబ్ రిజిస్టర్ 2024 ఆగస్టు 1న చండూరు సబ్ రిజిస్టర్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. రెగ్యులర్ సబ్ రిజిస్ట్రార్ ను ఐజి స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ నియమించకపోవడంతో 8 నెలల్లో 10 మంది సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు ఇంచార్జ్ సబ్ రిజిస్ట్రార్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఇదే అదునుగా బాధ్యత లేని జూనియర్లు ప్రభుత్వ అనుమతి లేని లేఅవుట్లలో కలిగి ఉన్న ప్లాట్లను, బోగస్ ఎల్ఆర్ఎస్ పత్రాలతో రిజిస్ట్రేష న్లు కొనసాగుతున్నాయన్న ఆరోపణలు కోకా కోలాలు. చిరాస్తి పత్రాలు లేకున్నా ఇంటి నెంబర్లతో ముమ్మరంగా రిజిస్ట్రేషన్లు అవుతున్నాయని ఆరోపణలు రావడంతో ప్రభుత్వం ఎల్ఆర్ఎ స్ వసూలు చేసేందుకు రెవిన్యూ, హెచ్ఎండిఏ, మున్సిపల్, ఇరిగేషన్ శాఖ, అధికారులతో విచారణ చేయించి ఎల్ఆర్ఎస్ పత్రాలు పొందిన వారికి సర్టిఫికెట్ జారీ చేసిన అనంతరం రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇచ్చింది. అయితే కొందరు డాక్యు మెంట్ రైటర్లు సబ్ రిజిస్టార్లతో కొమ్ముకై బోగస్ ఎల్ఆర్ఎస్ పత్రాలను సృష్టించి ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని కొల్లగొడుతున్నారన్న ఆరోపణలు రావడంతో ఇన్స్పెక్టర్ జనర ల్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మెమో నెంబర్ జీ1/100 91/2024 తేది.30-04-2024 ద్వారా ఎల్ఆర్ఎస్ ధ్రువీక రణ పత్రాలతో రిజిస్టర్ అయిన డాక్యుమెంట్ల వివరాలను పంపమని కోరినప్పటికీ నేటికి ఏ సబ్ రిజిస్టర్లు స్పందించడం లేదు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు, ప్లాట్ కు చెందిన స్థలాల రిజిస్ట్రేషన్ల స్టాంప్ డ్యూటీ చెల్లించిన




ప్లాట్ జియో ట్యాగింగ్ చేసిన దృశ్యం

అనంతరం అట్టి స్థలాల ఫోటోలను జియో టాకింగ్ చేయాల్సి ఉంది. విక్రయదారుడు పేరుపై ఉన్న చిరాస్తి యజమాని లొకేషన్ తో పాటు ఆస్తి ఎలా సంతరించిందన్న విషయాలపై రిజిస్ట్రేషన్ పత్రాల లింకు పత్రాలతో సబ్ రిజిస్ట్రాలు చూపిం చిన అనంతరమే రిజిస్ట్రేషన్‌కు సబ్ రిజిస్టార్ లు అనుమతించాల్సింది. అంతేగాక ప్రభుత్వ భూముల్లో, నిషేధిత భూముల్లో నిర్మించిన ఇంటి స్థలాలపై మున్సిపల్ అధికారులు వసూలు చేస్తున్న టాక్స్ కనుగుణంగా ఇస్తున్న ఇంటి నెంబర్లపై రిజిస్ట్రేషన్ చేయడం చట్టవిరుద్ధం, అయినప్పటికీ కొందరు డాక్యుమెంట్ రైటర్లు మున్సిపల్, గ్రామపంచాయతీల హౌస్ టాక్స్ కోసం కేటాఇస్తున్న ఇంటి నెంబర్ లపై ముమ్మరంగా రిజిస్ట్రేషన్లు చేస్తూ డబ్బులు సంపాదిస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. రెగ్యులర్ సబ్ రిజిస్టర్ లేకపో వడంతో ఇంచార్జ్ సబ్ రిజిస్టార్ ల హయంలో ప్రైవేట్ వ్యక్తులే ప్రభుత్వ ఉద్యోగస్తులుగా వ్యవహరిస్తూన్నారంటూ క్రయవిక్ర యాల కోసం వచ్చేవారే ఆరోపిస్తున్నారు. అంతేగాక రిజిస్ట్రేషన్ అయిన డాక్యుమెంట్ లపై ముద్రలు వేసేందుకు కార్యాలయ అటెండర్ రూ.100 నుండి రూ.500లు ఇచ్చేంతవరకు ముద్రలు వేయడం లేదని వారు ఆరోపి స్తున్నారు. అంతేగాక హెచ్ఎండిఏ, డిటిసిపి అనుమతులు లేని ప్లాట్ల రిజిస్ట్రేషన్ కోసం డాక్యుమెంట్ రైటర్లతో ఒప్పందాలకు కుదుర్చుకొని బోగస్ ఎల్ ఆర్ ఎస్ ధ్రువీకరణ పత్రాలను సృష్టించి నీకింత... నాకింత అన్న చందాన వసూళ్ల కు పాల్పడుతున్నట్లు, అదేవిధంగా ఇన్చార్జుల పాలనలో ముమ్మరంగా రిజిస్ట్రేషన్ జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు ఇప్పటి కైనా ప్రభుత్వం ప్రాముఖ్యత కలిగి ఉన్న భువనగిరి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి రెగ్యులర్ సబ్



కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తి డేటా ఎంట్రీ చేస్తున్న దృశ్యం.

రిజిస్టార్‌ను నియమించాలని భువనగిరి బొమ్మలరామరం మండల ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా కార్యాలయంలో కొనసాగుతున్న ప్రైవేట్ వ్యక్తుల ప్రమేయంపై విచారణ జరిపి ఉక్కు పాదం వేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రైవేట్ వ్యక్తులను ప్రభుత్వం నియమించిన సబ్ రిజిస్టర్ సిబ్బంది ఎందుకు డేటా ఎంట్రీ చేసేందుకు అనుమతిస్తున్నారన్న విషయంపై సమగ్రంగా విచారణ జరపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.